జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

ఆదివారం | 12 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 12




## నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి మూడు కోట్ల - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించేందుకు మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం శనివారం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు.ఈ సమావేశం లో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.హాస్పిటల్ డెవలప్మెంట్

మిగతా 2 లో...




# అమ్మ మాట - అంగన్వాడీ బాటతోనే
# ఆరోగ్యవంతమైన తెలంగాణ

- జంక్ ఫుడ్ కు స్వస్తి చెప్తూ ఇంటి వంటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం

### - పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** అమ్మ మాట – అంగన్వాడీ బాటతోనే ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించడం జరుగుతుందని,జంక్ ఫుడ్ కు స్వస్తి చెప్తూ ఇంటి వంటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం మంత్రి సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని ఐలవ్ ములుగు థీమ్ వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ములుగు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్,పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించి పద్మశాలి భవన్ లో

మిగతా 2 లో...

## యువత చదువు, క్రీడలపై దృష్టి సారించాలి

- ఉజ్వలన భవిష్యత్ కు బాటలు వేసుకోవాలి
- చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (ప్రజా జ్యోతి)** యువత చదువు, క్రీడలపై దృష్టి సారించాలని ఉజ్వలన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి డా బిఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య సమాజానికి పెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ కు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బానిసల కోసం ప్రభుత్వం ప్రత్యేక డీ–అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. మన జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో

మిగతా 2 లో...

## వ్యసన విముక్తి కేంద్ర సేవలను మెరుగుపరచాలి..

- బాధితులకు మార్గదర్శక కౌన్సిలింగ్..



**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వ్యసన విముక్తి కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. వ్యసనాల నుంచి బయటపడేందుకు బాధితులకు అవసరమైన

మిగతా 2 లో...

## విద్య విస్తరణకు కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే

- నేటి సమాజానికి పూలే ఆలోచనలు మార్గదర్శకంగా నిలవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (ప్రజాజ్యోతి):** సమాజంలో సమానత్వం స్థాపనకు, విద్యా విస్తరణకు అపార కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మా జ్యోతి బా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...

## యువత చదువు, క్రీడలపై దృష్టి సారించాలి







(మొదటి పేజీ తరువాయి...)

డీ–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుందని వెల్లడించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ లో ఆరో రోజు మాదకద్రవ్యాల నివారణపై ఈ ర్యాలీ నిర్వహించబడిందన్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడు తూ డ్రగ్స్ నివారణకు పోలీసు శాఖ ద్వారా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని. జిల్లాలో గంజాయి రవాణా దారులు గంజాయి విక్రేతలపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ నివారణకు పోలీస్ శాఖ తరపున పటిష్ట నిగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి సమాచారం ఉన్న ప్రజలు భాధ్యతగా పోలీసులకు అందజేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. అనంతరం 2 కే రన్ లో విజేతలకు ప్రశంషా పత్రాలు అందచేశారు.ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.మధుసూదన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని, కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య విస్తరణకు కృషిచేసిన మహానీయుడు మహాత్మా జ్యోతి బా పూలే

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన మాట్లాడుతూ పూలే గారి ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి ఇందిర, బీసీ సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ, తిరుమల చారి, భద్రయ్య, సంపత్, సతీష్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యసన విముక్తి కేంద్ర సేవలను మెరుగు పరచాలి..

(మొదటి పేజీ తరువాయి...)




మానసిక ధైర్యం కల్పించేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వ్యసన విముక్తి కేంద్ర సేవలను మరింత మెరుగుపరచి, బాధితులకు సమగ్ర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రంలో చేరే ప్రతి బాధితునికి నిరంతర వైద్య పర్యవేక్షణతో పాటు మానసిక సహాయం అందించాలని సూచించారు. నర్సింగ్ సిబ్బందికి నిర్వహించిన క్రీడలు, వ్యాస రచన పోటీలలో విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హరి చంద్ర రెడ్డి, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, కె ఎం సి ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, మానసిక వైద్య నిపుణులు డా. మురళీకృష్ణ, డా. అశ్విన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడీ బాటతోనే ఆరోగ్యవంతమైన తెలంగాణ





(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ఐసిడిఎస్ విభాగం ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా (పోషకాహార మాసోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి.పోషకాహార లోపంపై మనం భుజించే ఆహారంలో పోషక విలువలు తగ్గడం,కల్తీ ఆహారం,జంక్ ఫుడ్ తినడం అలవాట్ల వల్ల చిన్న వయసు లోనే పిల్లలు అనారోగ్యంపాలవుతున్నారని,బయట దొరికే జంక్ ఫుడ్ పిల్లలకు విషంతో సమానమని, తల్లులు తమ చేతులతో వండిన నాణ్యమైన ఆహారాన్నే పిల్లలకు అందించాలని కోరారు.

గర్భిణీ స్త్రీలు బాలింతలు రోడ్ల మీద దొరికే ఆహారాన్ని కాకుండా, ఎలాంటి పురుగు మందులు లేని,కల్తీ లేని పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.పిల్లలకు చిన్న వయసులోనే సెల్ ఫోన్లు అలవాటు చేయడం వల్ల వారి కంటి చూపు దెబ్బతినడమే కాకుండా, మానసిక వికాసం కుంటుపడుతుందని,తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమ్మ మాట – అంగన్వాడీ బాట అనే నినాదంతో ప్రతి అంగన్వాడీ సెంటర్ ద్వారా నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్ డిపార్ట్ మెంట్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

ఎండల తీవ్రత దృష్ట్యా నిత్యం వివిధ సుదూర ప్రాంతాల నుండి కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడం కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద, ప్రయాణికుల దృష్ట్యా పాత బస్టాండ్ ఆవరణలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులు చిన్నపిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరం మేరకే నీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,డిడబ్ల్యుఓ ప్రేమలత, సిడిపిఓ శిరీష,మున్సిపల్ కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళల్లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**ఆత్మకూరు/నీరుకుళ్ళ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో మహాత్మా జోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం గ్రామస్తులందరూ కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ.. సమాజంలో కుల వివక్ష, స్త్రీల అణచివేత, మూడనమ్మకాలపై మొదటిసారిగా బహిరంగంగా పోరాటం చేసిన మహానీయుడు మహాత్మా జోతిరావు పూలే అన్నారు. ఆయన ఆలోచనలు, పోరాటం నేటికీ మనకు మార్గదర్శకం, మహాత్మా జోతిరావు పూలే నిమ్న కులాల వారికి, స్త్రీలకు విద్య అందించడానికి దేశంలోనే తొలి పాఠశాలలు స్థాపించిన మహోన్నత సంస్కర్త పూలే. కులవ్యవస్థ, సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తొలి తరం విప్లవకారుడు. ఆయన తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిద్దడం, వితంతు వివాహాలను ప్రోత్సహించడం, అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేయడం వంటి ఎన్నో సంస్కరణలు చేపట్టారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్, ఉత్సవ కమిటీ కన్వీనర్ పిట్టల రాజమౌళి, మాజీ సర్పంచులు ఉడుత మహేందర్, ఆర్షం బలరాం, వార్డు సభ్యులు ఆర్షం మధుకర్, మానగాని రాకేష్, మాల మహానాడు మండల అధ్యక్షులు పసుల లక్ష్మీనారాయణ, జర్నలిస్ట్ వంగేటి ప్రభాకర్, మహిళా సంఘాల సిఏ సూరం రాధ, కొంగర ప్రశాంత్ తదితరులు అందరు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి మూడు కోట్ల - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

కమిటీ కి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉండగా,మొత్తం 28 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశంలో ఆసుపత్రి ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సేవలు అందించబడినాయి, అలాగే ఎంతమందిని ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి వచ్చిందనే అంశాలపై సమగ్రంగా చర్చించారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు, సౌకర్యాల విస్తరణ, సిబ్బంది అందుబాటు వంటి అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్, ప్రిన్సిపాల్ మురళి పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అవసరమైన మెటీరియల్, సిబ్బంది నియామకం (రిక్రూట్ మెంట్) తదితర అంశాలను ప్రజాప్రతినిధులకు తెలియజేశారు.ఆసుపత్రి అభివృద్ధి కోసం మేజర్ ఎక్విప్మెంట్, సర్జికల్ ఎక్విప్మెంట్, బ్లడ్ కంపోనెంట్ సెపరేటర్, ఎన్ఎంసీ కంప్లయెన్స్ కు సంబంధించిన మైనర్ ఎక్విప్మెంట్, పెండింగ్ బిల్లులు, సర్జికల్ ఇంప్లాంట్స్ కోసం దాదాపు రూ.3 కోట్ల 8 లక్షల బడ్జెట్ అవసరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి సుమారు రూ.3 కోట్ల నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఆసుపత్రిలో రోగుల అవసరాల దృష్ట్యా 2 వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ అత్యవసరమని పేర్కొనగా, అందుకు అవసరమైన నిధులను అందుబాటులో ఉన్న బడ్జెట్ నుండి మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ఆసుపత్రిలో పోస్టుమార్టం గది నిర్మాణం అవసరమని పేర్కొనగా, దానిని టీఎస్ఎంఐడీసీ అధికారులకు అప్పగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్, ప్రిన్సిపాల్ ప్రవీణ్, అలాగే ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచేందుకు సమన్వయంతో పనిచేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డిహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, బీఎండబ్ల్యూఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనేత మహాత్మ జ్యోతిరావు

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, మహిళల విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో జాతి వివక్ష, అన్యాయం, అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళా సాధికారతకు పూలే పునాది వేశారని తెలిపారు. మూఢనమ్మకాలు, వివక్షతలపై ధైర్యంగా పోరాడి సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గం చూపిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన నిలిచారని అన్నారు.అణగారిన వర్గాలు, పేదలు, రైతులు మరియు శ్రమజీవుల హక్కుల కోసం పూలే చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యే సమాజ మార్పుకు ప్రధాన ఆయుధమని విశ్వసించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహానుభావుడు పూలే అని ఎమ్మెల్యే అన్నారు.నేటి సమాజంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికమని, సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్యా విస్తరణ ఆయన చూపిన మార్గంలోనే సాధ్యమవుతాయని చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వెల్లడించారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

- సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



**వర్ధన్నపేటఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అణగారిన వర్గాలు మరియు మహిళల విద్యా అభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, విద్య ద్వారా సమాజంలో ఉన్న కుల వివక్ష, సామాజిక దోపిడీ, మూఢనమ్మకాలను తొలగించేందుకు ఆయన కృషి చేశారని అన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ఎదిరించి సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి తరం సామాజిక విప్లవకారుడు పూలే అని కొనియాడారు.అలాగే, వితంతువుల సంక్షేమం కోసం బాలహత్య నిరోధక గృహాలను ఏర్పాటు చేయడం, 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ్‌ను స్థాపించడం ద్వారా సమాజ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు అని వివరించారు. పూలే ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు దుగ్గాల వాసుదేవరావు, బిర్రు సబిత చంద్రయ్య, ముత్యం రేణుక స్వామి, ఎలబోయిన సదానందం, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మొహమ్మద్ జాఫర్ మియా, శ్రీపాది శ్రీనివాస్, తాటికాయల సురేష్, బిర్రు ఎల్లయ్య, జనపరెడ్డి రవీందర్ రెడ్డి, వడ్డే నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**వర్ధన్నపేట ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట పట్టణం మరియు మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.38,04,408 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, అలాగే 58 మందికి రూ.14,11,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసిన సంఘటనలు జరిగాయని, ప్రస్తుతం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎవరూ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పథకాల అమలులో పూర్తి పారదర్శకత పాటిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి



**రాయపర్తి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** వరంగల్ ఉప్పరిపల్లి క్రాస్ సమీపంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో తొర్రురు బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్ కూతురు వివాహ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ శుభవేళలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో ఆనందంగా,ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కొంతసేపు గడిపి వారి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకకు ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు మరియు స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా కొనసాగింది.

# 2 కె రన్ లో ప్రతిభ చాటిన చల్లగరిగ యువకుడు




**చిట్యాల (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 11,** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ యాంటీ డ్రగ్స్ అవగాహన కోసం నిర్వహించిన 2కె రన్ పోటీల్లో చల్లగరిగకు చెందిన యువకుడు పోశాల రాకేష్ ప్రతిభ చాటారు. పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించిన రాకేష్‌కు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సంయుక్తంగా బహుమతిని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా చిట్యాల ఎస్.ఐ పోచంపల్లి సతీష్ రాకేష్‌ను అభినందిస్తూ యువతకు పలు సూచనలు చేశారువ్యసనాలకు దూరం – చదువుకు దగ్గర యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రమాద సమయాల్లో కవచంలా కాపాడుతుందని పేర్కొన్నారు.ఇన్సూరెన్స్ & పత్రాలు వాహనాలకు సంబంధించి సరైన ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం పౌరుల బాధ్యత అని గుర్తుచేశారు. యువత చదువుపై దృష్టిసారించి డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యం

- ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు
- దళిత ప్రజాసంఘాల నాయకులు

**ఏటూర్ నాగారం ఏప్రిల్ 11ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారంజ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ.ఎస్ టీ. ఎస్ సి ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశ ప్రముఖ సామాజిక సంస్కర్త, విద్యోద్యమ పితామహుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఏటూర్ నాగారం .ప్రాంతంలో ఘనంగా నిర్వహంచడం.అభినదనీయమఆన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న కులవ్యవస్థ, అసమానతలు, అజ్ఞానంపై నిరంతరం పోరాడారని తెలిపారు. ఆయన మహిళా విద్యకు మార్గదర్శకుడిగా నిలిచారని, తన భార్య సావిత్రి బాయి పూలే తో కలిసి బాలికల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు.అలాగే విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యమని ఆయన ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణంలో ముందుండాలని సూచించారు.జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఏప్రిల్ 14 న తండ్రి డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయ జయంతి వేడుకలు గ్రామ గ్రామ న ఘనంగా నిర్వహించాలీనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వావిలాల స్వామి ఎం ఆర్ పి ఎస్ .రాష్ట్ర నాయకులు, నేతకానీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ లక్ష్మి కాంత్. ఎం జె ఎస్. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివన్ మహారాజ్ జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉప అధ్యక్షులు గంపల శివ .ఏటూరునాగారం మండల ఎం జె ఎస్. ఇంచార్జి కర్నె రమేష్ బీసీ.ఎస్ సీ.ఎస్టీ ఏటూరునాగారం మండల ఇంచార్జ్ రాజశేఖర్ అదేవిదంగా దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- రాజకీయంగా ప్రాధాన్యత పొందిన పరిణామం.
- టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మురిపిరాల గ్రామానికి చెందిన సుమారు 40 మంది బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తమ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. మురిపిరాల గ్రామానికి చెందిన ఇంత మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీలో తమకు సరైన ప్రాధాన్యం లభించకపోవడం, స్థానిక సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంతో నిరాశ చెందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా చేరిన వారికి పూర్తి సహకారం అందిస్తామని పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ పరిణామంతో పాలకుర్తి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరుగుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బంజారా సర్పంచ్ల బృందం

- మహేశ్వరి మృతికి కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి

**రాయపర్తి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**రాయపర్తి మండలం,ఏకే తండా గ్రామానికి చెందిన,బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని,గుగులోతు బూల్య-రజిత దంపతుల కుమార్తె మహేశ్వరీ (చీట్టి) అనుమానస్పద మృతి పై ఆందోళన వ్యక్తం చేస్తూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన..రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు&బాలు నాయక్ తండ గ్రామ సర్పంచ్ భూక్య సమ్మయ్య శ్రీదేవి మృతికి గల కారణాలు తల్లిదండ్రులను అడిగి తెలుసుకుని, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినా బంజారా సర్పంచుల బృందం.బంజారా సర్పంచులు ఈ కార్యక్రమంలో..పాణ్య నాయక్ తండ సర్పంచ్ హిరానీ కిషన్ నాయక్, దుబ్బ తండా సర్పంచ్ గోపాల్ నాయక్,సూర్య తండ సర్పంచ్ బన్నా నాయక్,బాలాజీ తండా సర్పంచ్ మోహన్ లాల్, గణేష్ కుంట తండా సర్పంచ్ రఘు,జేతూరాం తండా సర్పంచ్ గుగులోతు స్వప్న విజయ్ నాయక్, వాంకుడోత్ తండా సర్పంచ్ దేవేందర్ కృష్ణపురం సర్పంచ్ రెడ్డి,జయరాం తండా గ్రామ సర్పంచ్ రమేష్,తేట్టకుంట తండా సర్పంచ్ సంతోష్ నాయక్,ఉకల్ గ్రామ సర్పంచ్ లాలమ్మ, ఏకే తండా సర్పంచ్ సోమ,ఎర్రకుంట తండా సర్పంచ్ బికాజి బంజారా నాయకులు:- కమల్ సింగ్, మూణావత్ రవి,గుగులోతు యాకుబ్, భాద్యనాయక్,గుగులోత్ కిషన్, గుగులోతు వీరన్న, భూక్య యాకుబ్,జాటోత్ రవి స్థానిక తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.** ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట పట్టణం, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన 150 మంది అంగన్వాడీ టీచర్లకు ఆయన మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం వంటి పోషకాహారాన్ని అందిస్తూ పిల్లల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి ప్రాధాన్యత పెంచుతూ అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రీ-స్కూల్ విద్యను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.అంగన్వాడీ టీచర్లకు అందజేసిన మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం సులభతరం అవుతుందని, పిల్లల ఆరోగ్య వివరాలు, పోషకాహార సమాచారం త్వరితగతిన నమోదు చేసి పై అధికారులకు చేరవేయవచ్చని చెప్పారు. దీని ద్వారా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజలకు అందుతాయని ఆయన పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డబ్ల్యూడబ్ల్యూఓ, సీడీపీఓలు, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఆదివాసీలను ప్రత్యేక కాలంగా గుర్తించాలి

- భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి ఎన్నిక



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు జిల్లాస్థాయి అన్ని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో ఈసం యాదయ్య గఅధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు చందా లింగయ్య దొరగారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కట్టడం ద్వారా భద్రాచలం నుండి ఏటూరు నాగారం వరకు ముంపు జరిగే ప్రమాదం ఉంది. దీనిని వల్ల ఆదివాసి ప్రాంతాలు నీటి ముంపుకు గురయ్య ప్రమాదం ఉన్నది. దీనిని ప్రభుత్వాలతో మాట్లాడి మన రక్షణ కొరకు పాటుపడాలని కోరారు. భారతదేశవ్యాప్తంగా జనగణన జరుగుతా ఉంది. వివిధ రాష్ట్రాల ఆదివాసీలు తమకు ప్రత్యేక కాలం . రిలీజియన్ గుర్తించాలని ఉద్యమాలు చేస్తున్నారు. కనుక మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి తెగలకు ప్రత్యేక కాలము రిలీజియన్ ను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎందుకంటే ఆదివాసీలకు ప్రత్యేకమైన మత ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు హిందూ సంస్కృతికి భిన్నంగా ఉంటాయి. కాబట్టి వీరికి ప్రత్యేకకాలం ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. కోయ భాషను అంతరించిపోతున్న భాషగా గుర్తించి దీనిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ఆదివాసి ప్రాంతాలలో 80 వేల నుండి లక్ష ఓటర్లు ప్రామాణికంగా తీసుకొని నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నూతన భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితిని ఎన్నిక చేయడం జరిగింది.ఈసం యాదయ్య జిల్లా కన్వీనర్.చందా మహేష్ కో-కన్వీనర్ ..కాపుల సమ్మయ్య కో-కన్వీనర్ ఈసం రాజు కో-కన్వీనర్.తోలెం సుధాకర్ కో-కన్వీనర్. గాలి సమ్మయ్య కో-కన్వీనర్.ఇండ్ల సమ్మయ్య కో-కన్వీనర్.నల్లబోయిన లక్ష్మణ్ రావు కో-కన్వీనర్.పాయం కోటేశ్వర రావు కో-కన్వీనర్.ఆక తిరుమల రావు కో-కన్వీనర్.తోలెం సౌమ్య కో-కన్వీనర్ ఇర్ప అరుణ. కో-కన్వీనర్.సువర్ణపాక వెంకటరత్నం కో-కన్వీనర్.. పూనెం సందీప్ కో-కన్వీనర్.కొమరం లక్ష్మీకాంత కో-కన్వీనర్ ఈ యొక్క కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య తుడుందెబ్బ జాతీయ కన్వీనర్, పోడెం బాబు తుడుందెబ్బ జాతీయ నాయకులు, పొడుగు శ్రీనాథ్ భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, పాయం సత్యనారాయణ గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, కబ్బాక శ్రావణ్ కుమార్ తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోటె రవి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొదెం కృష్ణప్రసాద్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, గొప్ప వీరయ్య డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, బొల్లం సారయ్య నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర నాయకులు, వట్టం జనార్ధన్ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, వర్ష శ్రీను తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఈసం రాజు డోలుదెబ్బ జిల్లా అధ్యక్షులు, చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, గొగ్గల రామకృష్ణ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి,కాపుల సమ్మయ్య తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, పొడెం శోభన్ తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి,వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శి తాటి నీలాద్రి, మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా నాయకులు తదితరులు గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తాటి సునీల్, చాలా హరిబాబు, చీమల నాగభూషణం, జబ్బ నరేష్, మన్యసీమ మహిళ నాయకులు వాగబోయిన లావణ్య, పడిగ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం హనుమాన్ భక్తులకు 50 కేజీ ల బియ్యం సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో శనివారంస్థానిక హనుమాన్ భక్తుల విన్నపం మేరకు హనుమాన్ భక్తులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను కమిటీ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు చందు రామ్, సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు తెరాల యాకయ్య తెరాల సందనందం చిర్ర శ్రీనివాస్ చాకినాల రామయ్య కన్నీబోయిన ఉప్పలేయ్య కన్నీబోయిన సంపత్ రసమల పుల్లేయ్య బొంపెల్లి యాదగిరి రావు కేతం యాకయ్య కూరపాటి ముతేయ్య కొండేటి లక్సయ్య మేడి రాము ఎనగందుల ఉపేందర్ బాలరాజు కన్నీబోయిన రాజు రాధారపు రాజు ఎండీ రియాజ్ ఆంజనేయభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతి

- పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి :కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి కలెక్టర్ జ్యోతి వెలిగించి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. అనంతరం డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కూడా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్దయ్య గౌడ్, పండుగ హరీశ్, చిర్రా వీరస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, యాదవ సంఘం జనరల్ సెక్రటరీ మేకల సమ్మయ్య, గంటె ఉపేందర్ యాదవ్, సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ బిర్రు సత్యనారాయణ, విశ్వ బ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కృష్ణ మూర్తి, కురుమ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్, రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వరాచారి, నరసింహ చారి, టీకేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద, బీసీ జేఏసీ కో – కన్వీనర్ మంగళంపల్లి రాజు, కేజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట మల్లయ్య గౌడ్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ వసతి గృహాల అధికారులు, బీసీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఏప్రిల్ 11 / ప్రజా జ్యోతి /** సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జ్యోతి రావు పూలే కులం మతం సంప్రదాయ పేరుతో నడిచే దోపిడిని విద్యతో ఎదుర్కోవాలన్న సంకల్పం తో విద్యా విస్తరణ కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నా రు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు దేశానికి ఆదర్శ మని తెలిపారు.మహిళా విద్యకు, దళితుల హక్కుల పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదయక మన్నారు.. జ్యోతిరావు పూలే ఆలోచనలు నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాకసత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, వీరమనేని మాజీ సర్పంచ్ వీరమనేనియకాంతరావఎర్రబెల్లి రాఘవ రావు, టౌన్ అధ్యక్షులుకమ్మగాని నాగయ్య, కార్యదర్శి వెంకన్న,ఎస్సీ సెల్ జలగం కుమార్,గాదపాకభాస్కర్ బీసీ సెల్ సంగి వెంకన్న, ఐలేష్, హరీష్ ప్రజాప్రతి నిధులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయూత్ పౌండెషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 11ప్రజా జ్యోతి** మండలంలోనీ రోయ్యూరు, శంకరాజుపల్లి గ్రామంలో.గ్రామస్తులందరం కలిసి ఏర్పాటు చేసుకున్న 'చేయూత సహాయ నిధి' ద్వారా శనివారం ఒక మంచి అడుగు వేశాం. అన్నారు.ఇటీవల మరణించిన తోటపెల్లి రామయ్య కుటుంబానికి మా సంస్థ సభ్యుల తరఫున 50 కేజీల బియ్యం 2,000 రూపాయల నగదును అందజేయడం జరిగింది. అన్నారు .నెలకు కేవలం 100 రూపాయలు జమ చేస్తూ, పేదలకు మరియు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే మా లక్ష్యం.మనం చేసే చిన్న సహాయం ఒకరి జీవితంలో పెద్ద మార్పును తెస్తుంది. మా ఈ ప్రయత్నాన్ని చూసి మరికొందరు ముందుకు రావాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రా మంలో యువత ముందుకు వచ్చి సేవ చేయాలని కోరారు .దేవుల పల్లి సమ్మయ్య అనుము ముకుందరావు మాజీ ఉపసర్పంచ్ అల్లంల చంటి యాదవ్. పెద్ది కిష్టయ్య అంతటి సంతోష్నూకల లక్ష్మి నారాయణ ఎగ్గడి రవి సాయిని రవి గడవేణి రంజిత్ బత్తిని తేజ ఎగ్గడి తేజ సాయిని చేతను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి ఏప్రిల్ 11/ ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించ డం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,అంగన్వాడి వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంగన్వాడి టీచర్లు గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. ప్రజలకు సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌ల తో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల వివరాలను సమయానుకూలంగా నమోదు చేయడం, పోషణ, ఆరోగ్య సంబంధిత సేవలను పర్యవేక్షించడం సులభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం ఏప్రిల్ 11ప్రజా జ్యోతి** మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవత్వాన్ని చాటుకుంటూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని రాంనగర్ కోయగూడ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన తోట నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దశదినకర్మకు సహాయంగా రూ.7,100 నగదు మరియు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు & మండల ఇంచార్జి ఈర్సవడ్ల వెంకన్న మార్గదర్శకత్వంలో, మండల మాజీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఈ సహాయం అందించారు.మృతుడు తోట నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, కుటుంబ సభ్యులైన తల్లి గాలేమ్మ, కుమారుడు శశికుమార్‌లకు ఈ సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అల్లావారి ఘనపురం సర్పంచ్ పలక చిన్నన్న, చల్పక సర్పంచ్ అట్టం రాంబాబు, బొల్లె గాలిబు, బొల్లె పెద్దన్న, గడబోయిన శ్రీకాంత్, బద్ది మహేందర్, గద్దె జయకృష్ణ, తోట ప్రశాంత్, ఉప్పల బాలకృష్ణ, కందుకూరి మనోజ్, బొల్లె రాజేందర్, గార నవీన్, బల్లె లచ్చబాబు, ఆవుల నరసయ్య, దర్రా నాగేశ్వరరావు, ఆవుల కృష్ణ, బద్ది మహేష్, గార నరేంద్ర, బొల్లె వెంకటేశ్వర్లు, అల్లి స్వామి, అల్లి సాయి, రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీను, తోట స్వప్న, బద్ది సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



**పర్వతగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల నర్సయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, మృతుడి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీదురు శంకర్ తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జనగాం వెంకటేశ్వర్లు, పుల్లూరి రజినీకాంత్ గౌడ్, బుద్దే పద్మ కుమారస్వామి, రంగు వెంకన్న గౌడ్, నాయకులు బోట్ల కనకరాజు, బొట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అనిల్ సంకల్పం..ఎస్సై వంశీ కృష్ణ ప్రోత్సాహం..!

- తిమ్మాపురంలో హనుమాన్ భక్తులకు భిక్ష ప్రారంభించిన ఎస్సై వంశీకృష్ణ
- కర్తవ్య నిర్వహణలో కఠినం..సేవలో కోమలం.. స్వాముల సేవలో ఎస్సై





**సంగెం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి):**మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.తిమ్మాపురం గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి రిపోర్టర్ వేల్పుల అనిల్ యాదవ్(కన్నేస్వామి) హనుమాన్ దీక్షాధారుల కోసం ప్రత్యేకంగా భిక్ష( అ న్నదాన ం) కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సంగెం ఎస్సై వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై,దీపప్రజ్వలన చేసి భిక్షను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ..సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.వృత్తిరీత్యా జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తూనే,భక్తి భావంతో హనుమాన్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన అనిల్ యాదవ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.దీక్షాధారులు క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపాలని,హనుమంతుడి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.భక్తులందరికీ ఎస్సై వంశీకృష్ణ స్వయంగా భోజనాలను వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మూత్రవిసర్జన చేస్తే రూ.500 జరిమానా

- 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ హెచ్చరిక



**నర్సంపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి )**నర్సంపేట పట్టణంలోని పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని,బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ స్పష్టం చేశారు.26వ వార్డులోని మెయిన్ రోడ్డు నుండి జయశ్రీ టాకీస్ ఫారెస్ట్ ఆఫీస్ కాంపౌండ్ మధ్య ఉన్న రహదారిపై పాదచారులు, వ్యాపారస్తులు బహిరంగంగా మూత్రవిసర్జన చేస్తుండటంతో స్థానిక నివాసితులకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదే విషయమై శుక్రవారం నాడు స్థానికులకు అక్కడ మూత్రవిసర్జన చేస్తున్న వారికి మధ్య పెద్ద ఎత్తున గొడవ జరిగింది. స్థానికులు మూత్రవిసర్జన చేస్తున్న వారిని నిలదీయగా, వారు తప్పు తెలుసుకొని క్షమాపణలు కోరారు. ఇకపై ఈ ప్రాంతంలో ఎవరైనా మూత్రవిసర్జన చేస్తూ పట్టుబడితే రూ.500 జరిమానా విధించనున్నట్లు కౌన్సిలర్ ప్రకటించారు. ఈ మేరకు అవగాహన కల్పిస్తూ గోడలపై అంటించేందుకు ప్రత్యేక స్టిక్కర్లను ప్రదర్శించారు.ప్రజల అవసరాల దృష్ట్యా, సమీపంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించి మున్సిపల్ చైర్మన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే అక్కడ ఒక 'సులభ్ కాంప్లెక్స్' (పబ్లిక్ టాయిలెట్ ) ఏర్పాటుకు కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు.పరిసరాల పరిశుభ్రత పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న రైతు సంఘం

- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లి సంపత్



**పాలకుర్తి ఏప్రిల్ 11/ ప్రజా జ్యోతి** దేశంలోని రైతులను ఒకే తాటి పైకి తెచ్చి వారి హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న తెలంగాణ రైతు సంఘంని సంఘం మండల కార్యదర్శి బెల్లి సంపత్ అన్నారు. శని వారం నియోజకవర్గ కేంద్రంలో రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారకం భవనం ముందు రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం బెల్లీ సంపత్ మాట్లాడుతూ 1936లో లక్నోలో ప్రారం భమై రైతు సంఘం నేడు కోట్లాది మంది రైతులకు విస్తరించిందన్నారు. స్వాతంత్రానికి ముందు రైతు సంఘంనేతృత్వంలో కీలక పోరాటాలు చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1946–1951 వరకు జరిగిన ప్రపంచ రైతాంగ సాయిధ పోరాట ఉద్యమాల్లోనే ఒక అద్భుత మైన ఘట్టం అని తెలిపారు.నిజాం నవాబు కాలంలో సాయుధ బలగాలైన రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచితంగా పోరాటం చేశారన్నారు. గ్రామాల్లో రైతుల రాజ్యం,గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. 2014 భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం నుండి ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన సంవత్సర కాలం పాటు సాగిన చారిత్రక రైతు ఉద్యమం వరకుఅఖిల భారత కిసాన్ సభ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 90 ఏళ్ల క్రితం ప్రారంభమైన కిసాన్ సభ పోరాటం బ్రిటిష్‌వారి తో నేడు కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ అన్నదాత ఆత్మగౌరవాన్ని కాపాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సత్యం, కౌడగాని మల్లేష్, పనికేర భాస్కర్ , మల్ప రాజు నరేష్, నరసింహ, సారయ్య,పరశురాములురవి, యాకయ్య తదిత రులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పర్వతగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో వర్ణ వివక్ష నిర్మూలనకు, దళిత–బహుజనులు మరియు మహిళల విద్యాభివృద్ధికి పూలే చేసిన



సేవలు అమూల్యమని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సామాజిక సమానత్వం కోసం సమాజం మొత్తం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జూలపెల్లి గంగాధర్ రావు, నాయకులు సురేందర్ రావు, కంటెం సుధాకర్, సందేల నవీన్, వార్డ్ మెంబర్ రంగు వెంకన్న, స్వేరో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్, అంబేద్కర్ సంఘం నాయకులు చిన్నపేల్లి దేవేందర్, బోట్ల వెంకట్, బోట్ల కుమార్, చిర్ర సునీల్, ఆకులపెల్లి యాకుబ్, పసుల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం గ్రామంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**కొడకండ్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి ):** మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా రామవరం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న సామాజిక అసమానతలు, కుల వివక్ష, అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని అన్నారు. మహిళల విద్యకు నాంది పలికి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తగా ఆయనను కొనియాడారు. ప్రతి మనిషికి సమాన అవకాశాలు ఉండాలనే మహోన్నత భావనను సమాజంలో నాటిన మహాత్ముడని పేర్కొన్నారు, విద్య ద్వారా సమాజాన్ని మార్చవచ్చని చూపిన ఆయన మార్గం ఈ రోజుకీ మనకు దిక్సూచిగా నిలుస్తోందని, దేశానికి దిశా నిర్దేశం చేసిన సత్యశోధకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్దూరి శివారెడ్డి, మచ్చ భూపాల్, ఎడెల్లి రేణుక, ఎడెల్లి ఆశయ్య, ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్, గ్రామ సిబ్బంది, మాజీ వార్డ్ మెంబర్ బాల్నే మహేందర్, గిరగాని శ్రీనివాస్, ఎడెల్లి సోమశేఖర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**వర్ధన్నపేట, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాల ఏర్పాటు అత్యంత అవసరమని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి, వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తీరుపెల్లి వాణి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## పూలే ఆశయాలను కొనసాగించాలి

- గ్రామ సర్పంచ్ హసీనాబాను



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ హసీనాబాను అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళల విద్యకు ఆయన చేసిన కృషి మనందరికీ ఆదర్శమని, యువత ఆయన ఆలోచనలను అనుసరించాలని పిలుపునిచ్చారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు సమాజాన్ని ముందుకు నడిపే మార్గదర్శకాలు అని తెలిపారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ విద్య ద్వారా అభివృద్ధి సాధించాలని సూచించారు. అలాగే గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, పంచాయతీ కార్యదర్శి కల్పన, మరియు వార్డు సభ్యులు మాజీ ఎంపీపీ రాణిబాయ్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, మాజీ సహకార సంఘం చైర్మన్ సల్ల తిరుపతయ్య ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11** గణపురం మండల కేంద్రంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం ఆవరణలో వారి చిత్రపటానికి పూల మాలవేసి వారి సేవలను త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్ బిసి సంఘాల జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ వార్డు సభ్యులు కోడెపాక అనిల్ పసునూటి సౌమ్య శంకర్ పాసి కంటి రామకృష్ణ మండల నాయకులు దూడపాక శ్రీనివాస్ ఎండి సైదులు గాజర్ల చింటూ గౌడ్ దూడపాక పున్నం నేరెళ్ల శంకర్ ఎన్నిల శ్రీకాంత్ ఎన్నిల శంకర్ నేరెళ్ల శంకర్ చిలువేరు శంకర్ మూల రఘు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన నాయకులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిరావ్ ఫూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

- చెల్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం
- సర్పంచ్ కావటి రజిత రవీందర్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11** మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తామని చెల్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ కావటి రజిత రవీందర్ అన్నారు మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే తో కలిసి పూలే దంపతులు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల విద్య అభివృద్ధికి వారు చేసిన కృషి సమాజానికి మార్గదర్శకమైందని తెలిపారు.వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని చెల్పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, ఉప సర్పంచ్ పొనగంటి మలహాల్ రావు, గండ్రోత్ రవీందర్, రూపిరెడ్డి రాజిరెడ్డి, ఎండి రజియా, మాజీ సర్పంచ్ జకినపెల్లి బిక్షపతి, దారకొండ శంకర్, పొనగంటి సతీష్, ఓనపాకల రాజేంద్ర ప్రసాద్, పొనగంటి ధర్మేందర్, బీరెల్లి సురేష్, బీరెల్లి కలాదర్, బీరెల్లి కళ్యాణరామ్, బీరెల్లి నరేష్, దుంప నర్సయ్య, దొడ్డే ప్రశాంత్, కారోబార్ వేణు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ప్రతి ఏటా నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పరిసరాలను పరిశీలించారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- యూనియన్ లీడర్లతో చర్చలు జరపాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11** విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యూనియన్ లీడర్లతో చర్చలు జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు.శనివారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె జిల్లాలో మూడు రోజు కొనసాగింది. సమ్మెను సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ హామీ ప్రకారం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలను బట్టి వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎస్ఇబి నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని అన్నారు. ఆర్టిజన్ కార్మికులు, అన్ మ్యాన్ కార్మికులు, స్పాట్ బిల్డర్స్ ఎస్ పి ఎం పీసిరేట్ కార్మికులు, విద్యుత్ సంస్థలో క్షేత్రస్థాయిలో కీలకంగా పని చేస్తున్నారని వీరికి ఎలాంటి గుర్తింపు లేదని అన్నారు. అదేవిధంగా అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా అధికారులను కలిసి అనేక వినతిపత్రం ఇవ్వడం ధర్నాలు చేయడం లాంటి చేసినప్పటికీ ఫలితం లేదని అన్నారు. అంతిమంగా కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు. జెన్కో, ట్రాన్స్ కో డిస్కం యాజమాన్యాలు జేఏసీ నాయకులతో వెంటనే చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# జ్యోతిరావు పూలే స్పూర్తి తో ముందుకు సాగుదాం

- : సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**కొడకండ్ల, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** సమాజంలో సమానత్వం అక్షరాస్యత చైతన్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరం పూలే జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం పూలే199 జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం పూలే చేసిన సేవలు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షన్న, జి.పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు





**చెన్నారావుపేట ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి )**మండల కేంద్రంలోని ఖాదర్ పేట టర్నింగ్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయప డ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్ మాజీ సర్పంచ్ బాదావత్ మేఘ్యు అల్లుడు బానోత్ కిషోర్ పస్రా నుండి తన రాయల్ ఎన్ఫీల్డ్ వాహనంపై మండల కేంద్రం మీదుగా బాపునగర్ వెళ్తున్నారు.ఈ క్రమంలో ఖాదర్ పేట మలుపు వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి సమీపంలో ఉన్న మోరీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిషోర్ కింద పడిపోవడంతో అతని కాలు విరిగింది బలమైన గాయాలయ్యాయి.కిషోర్ మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం.దానితో పాటు, మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించి, మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్డీవో పీడీ బాలకృష్ణ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11** ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో పీడీ బాలకృష్ణ అన్నారు. మండలంలోని చెల్పూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్డీవో పీడీ బాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం 6 గంటలకల్లా పనుల వద్దకు చేరుకుని, మొదటి ఫోటో తీసుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. అనంతరం పనులు పూర్తి చేసిన తరువాత ఉదయం 10గంటలకు రెండో ఫోటో తీసుకుని ఇంటికి వెళ్లాలని సూచించారు.ప్రతి కూలికి రోజుకు రూ.307 కూలి అందుతుందని పేర్కొన్నారు. కూలీలు సకాలంలో పనుల వద్దకు హాజరవుతూ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఏప్రిల్ నెల నుండి మరింత మంది కూలీలు హాజరై పనులు చేయాలని కోరారు.ప్రస్తుతం కొత్త చట్టం ప్రకారం కొత్త పనులు మంజూరు కాలేదని, ఇప్పటికే ఉన్న పాత పనులను కొనసాగించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రాజు, టీఏ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మోడల్ స్కూల్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11** గణపురం మండల కేంద్రంలోని పి ఎం శ్రీ మోడల్ పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, సమానత్వం, విద్యా విస్తరణ కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారగాని ఎల్ల స్వామి గౌడ్, ఎలకపల్లి రమేష్, అప్పయ్యపల్లె సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఘనంగా మహాత్మ జ్యోతి బాపూలే 199వ జయంతి వేడుకలు

- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలో జ్యోతిబాపూలే ప్రాంగణం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ, బి ఆర్ పి పార్టీ, ఆర్ పి ఐ పార్టీ లతో పాటు వివిధ కుల సంఘాలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గోపాల్ హాజరయ్యారు. అనంతరం బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ గోపాల్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, ఓ బి సి వరంగల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంఘం జిల్లా నాయకులు మండల శ్రీనివాస్, దళిత రత్న జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణయ్ దీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ లు పూల మాలలు వేయగా బి ఆర్ పి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బుర్రి సాగర్ ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య బహుజన సంఘాల నాయకులు అందే రవి, జన్ను రవి లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్పి రాష్ట్ర నాయకులు తనుగుల శ్రీకాంత్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య,నర్సంపేట మండల నాయకులు కడారి కుమారస్వామి, నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ బీసీ సంఘం నాయకులు దొంగల సురేష్ బహుజన నాయకులు సౌరపు జనార్దన్, సహాయ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్, బీసీ నాయకులు జవ్వాజి సురేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ నాయకులు,బహుజన నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలా పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జాగృతి పోలీస్ కళా బృందం వారిచే కళాజాత
- యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా ఆన్లైన్ పేటింగులకు దూరంగా ఉండాలి
- అమ్మాయిలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



**రాయపర్తి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయ పెల్లి కస్తూర్బా గురుకుల పాఠశాలలో/కళాశాలలో శనివారం శనివారం జాగృతి పోలీస్ కళ బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్, సన్ ప్రీత్ సింగ్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 3:30 గంటల నుండి 5:30 గంటల వరకు,రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధి లోని తిరుమలాయపల్లి కస్తూరి భా గురుకుల పాఠశాల మరియు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మేడమ్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, అమ్మాయిలు సోషల్ మీడియాకి దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు రోడ్డు ప్రమాదాలు(ఆర్ ఐ ఓ & ఏలైవ్),డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు,హ్యూమన్ ట్రాఫికింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్,గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని తెలిపినారు, పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమానికి రాయపర్తి హెడ్ కానిస్టేబుల్ , అధ్యాపక బృందం,కానిస్టేబుల్ ఆఫీసర్స్,కళా బృందం సభ్యులు,హెడ్కానిస్టేబుల్స్ ,విలియమ్,వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, చిరంజీవి, హైస్కూల్ మరియు కాలేజ్ స్టూడెంట్స్ ఇతరులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

- గంజాయి స్వాధీనం రిమాండ్ కు తరలింపు
- మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన చట్టపరంగా శిక్ష : సిఐ సత్యనారాయణ రెడ్డి




**జనగామ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** గంజాయి సేవిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన ఘటన జనగామలో చోటుచేసుకుంది. జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జనగామలోని చీటకోడూరు రోడ్డు లో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం రాగ జనగామ ఎస్.ఐ భరత్, సిబ్బందితో వెళ్లి అక్కడ చూడగా ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తుండగా అందులో ఇట్టబోయిన రాకేష్ అనే వ్యక్తిని పట్టుకోవడం జరిగిందని, రంజిత్ అనే వ్యక్తి అక్కడి నుంచి పారిపోవడం జరిగిందని, గంజాయిని దూల్ పేట లోని ఒక వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు నిందితుడు తెలిపారని అన్నారు. ఇట్టబోయిన రాకేష్ వద్ద నుండి 60 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి నిందితున్ని రిమాండ్ కు తరలించినట్టు సిఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. పారిపోయిన మరో నిందితుడు రంజిత్ తో పాటు, గంజాయి విక్రయించిన దూల్ పేట కు చెందిన వ్యక్తిని త్వరలో అరెస్టు చేసి రిమాండ్ కు పంపనున్నట్లు సిఐ తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించిన, విక్రయించిన చట్టపరంగా శిక్షలు ఉంటాయని సిఐ. సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.

## నగరంలో భూగర్భ డ్రైనేజీపై జర్మనీ బృందం సమీక్ష



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ నగరంలో గత రెండు రోజులుగా పర్యటిస్తున్న జర్మనీకి చెందిన ఆర్థిక సంస్థ ప్రతినిధుల బృందం భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించింది. ఈ నేపథ్యంలో శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధుల బృందం నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఫీల్డ్ పరిశీలనల ఆధారంగా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు ఆధునిక సాంకేతిక పద్ధతులు అమలు చేయాల్సిన అవసరాన్ని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో అధ్యయనం చేసిన అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించామని, వాటి ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగరాభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని వర్గాల స్టేక్ హోల్డర్లను భాగస్వామ్యం చేస్తూ, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జర్మనీ ప్రతినిధుల బృంద సభ్యులు డా. రావు పరిమల్, ఇన్ చార్జ్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రావు, ప్రధాన ఆరోగ్య అధికారి రమేష్, ఇన్ చార్జ్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఉప కమిషనర్లు ప్రసన్నరాణి, బిర్రు శ్రీనివాస్, మున్సిపల్ ఆరోగ్య అధికారి డా. రాజేష్, కార్యనిర్వాహక ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, మాధవీలత, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ మరుపల్ల రవి జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి జన్మదిన వేడుకలు డివిజన్ వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఉర్సు ప్రతాప్ నగర్లోని ఆయన స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ మరుపల్ల రవి ఆయురారోగ్యాలతో ఉండి, భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించి ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. అలాగే జన్మదినాన్ని పురస్కరించుకుని మరుపల్ల రవి భద్రకాళి అమ్మవారి ఆలయం, ఉర్సు శివాంజనేయ స్వామి దేవాలయం, ఉర్సు బీరన్న స్వామి దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే సందర్భంగా డివిజన్లో సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎస్కే గౌడ్ కళాభవన్లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ, తమ విధులను నిర్వర్తించేందుకు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ కార్యదర్శి వనం కుమార్తో పాటు మరుపల్ల గౌతమ్, శెట్టి మోహన్, పోలేపాక రాజన్‌బాబు, కుందే రాజు, టంటం నరసింహ, చీర రమేష్, గోనె మధు, కళ్యాణపు వెంకటేశ్వర్లు, ఆకుతోట యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. జవాన్లు కృష్ణ, ఆదాం, రమేష్‌తో పాటు పారిశుద్ధ్య కార్మికులు కూడా హాజరై కార్పొరేటర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బడిబాట కార్యక్రమం నిర్వహణ



**తరిగొప్పుల ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** :తరిగొప్పుల మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వారు బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యా అధికారినెల్లుట్ల జానకి ఆధ్వర్యంలో విద్యార్థుల సంఖ్య పెంచే లక్ష్యంతో తరిగొప్పుల, కమ్మరిపేట, నర్సాపూర్ ప్రాంతాల్లోకి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలు, నాణ్యమైన బోధన గురించి వివరించి, విద్యార్థులను బడిలో చేర్పించుకునేందుకు ప్రోత్సహించారు.ఈ సందర్భంగా మండల విద్యా అధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ, ప్రతి పిల్లవాడికి విద్య ఎంతో అవసరమని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను వినియోగించుకొని పిల్లలు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థిని విద్యా మార్గంలో నడిపించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణజా, బాల్ థెరిస్సా, నాగార్జునరావు, శైలజ, నరహరి లక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్లాటినం జూబ్లీ హైస్కూల్ లో ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** నగరంలోని అబ్బని కుంటలో గల ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో శనివారం ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కొల్లూరి దీక్షిత్ (పల్మనాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, గవర్నమెంట్ టీబీ హాస్పిటల్, హనుమకొండ) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు బట్టీ విధానాన్ని అనుసరిస్తున్నారని, సృజనాత్మక నైపుణ్యాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని అన్నారు. ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో నర్సరీ దశ నుంచే ఆక్టివిటీ ఆధారిత బోధన ద్వారా పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక నైపుణ్యాలను కలిగి ఉంటారని, ఇతరులతో పోల్చకుండా వారి అభిరుచులకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్ పీచే మాట్లాడుతూ నర్సరీ నుంచే విద్యార్థుల రైటింగ్, రీడింగ్ స్కిల్స్ తో పాటు వివిధ రంగాలలో ప్రతిభను వెలికితీసే విధంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. 'శిశు పహేల్' పద్ధతి ద్వారా బోధనను అందిస్తూ, పిల్లల బాల్యాన్ని సార్థకం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల విజయాలను గుర్తించి ముఖ్య అతిథి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను సభాముఖంగా పంచుకోగా, స్వాగత నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపులో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉత్తమ్ చటర్జీ వోట్ ఆఫ్ థాంక్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, సెక్షన్ హెడ్ లు, ఉపాధ్యాయులు, అడ్మిన్ సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ప్రజల దాహార్తికి చలివేంద్రం ప్రారంభం

**పరకాల ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** పరకాల పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో డిండిగాల విజయ స్మారకార్థంగా వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ఆమె భర్త డిండిగాల ఐలయ్య, కుమారుడు డిండిగాల సతీష్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ ముఖ్య అతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మెర్గు శ్రీనివాస్, (అడ్వకేట్ & ఈజీపీ, పరకాల కోర్టు), కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, సుధమల్ల రమేష్, పల కుర్తి శ్రీను, దశరథం, పసుల రమేష్, గూడెల్లి సదానందం, గూడెల్లి రంజిత్, మంద నాగరాజు, వార్డు ప్రెసిడెంట్ సుధమల్ల రమేష్ పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సీతారామచంద్రస్వామి 16 రోజుల పండుగ..!

- -అర్చకులు శ్రీ కొడకండ్ల శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ముగిసిన వేడుకలు
- -భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సర్పంచ్ కందిమల్ల శ్రీకాంత్ దంపతులు



**సంగెం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి):** మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ రామనవమి కళ్యాణోత్సవాల ముగింపు పర్వమైన 16 రోజుల పండుగ అత్యంత వైభవంగా జరిగింది.ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఆలయ అర్చకులు శ్రీ కొడకండ్ల శ్రీనివాసాచార్యుల వారి పర్యవేక్షణలో ఈ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి.

**››› అర్చక స్వామి సారథ్యంలో ఆధ్యాత్మిక శోభ:**

శ్రీరామనవమి నాటి నుండి నేటి వరకు జరిగిన అన్ని పూజా కార్యక్రమాలను,హోమాలను మరియు కళ్యాణ క్రతువును శ్రీ కొడకండ్ల శ్రీనివాసాచార్యులు అత్యంత నిష్ఠతో నిర్వహించారు.వారి వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణ ఘట్టం భక్తులను పరవశింపజేసింది.ఈ 16 రోజుల పాటు గ్రామ ప్రజలు మరియు మహిళలు విశేషంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంలో శ్రీనివాసాచార్యుల వారి కృషి, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం ఎంతో ఉందని భక్తులు కొనియాడారు.

**››› సర్పంచ్ దంపతులకు ఆశీర్వచనం:**

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ కందిమల్ల శ్రీకాంత్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సర్పంచ్ శ్రీకాంత్ జన్మదినం పురస్కరించుకుని,ఆలయ మర్యాదలతో శ్రీ కొడకండ్ల శ్రీనివాసాచార్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి,వేదాశీర్వచనం అందజేశారు.శ్రీనివాసాచార్యుల వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలతో గుంటూరుపల్లి గ్రామం భక్తి సాగరంలో మునిగిపోయింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి





**నర్సంపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట రోడ్డు శివారులో గల సిపిఐ కాలనీ వాసులు స్థానిక వార్డు కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి ఎలుకంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో దొంతి మాధవ రెడ్డి సమక్షంలో సుమారు 100 కుటుంబాలు సిపిఐ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు ఇతర ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు.మాదన్నపేట రోడ్డు శివారులోని గుడిసె వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తానని తెలుపుతూ గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని..పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.అదేవిధంగా వారికి మంచి నీటి కొరత లేకుండా చేస్తామని,విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని, వారి కోరిక మేరకు కావాల్సిన నిధులను మంజూరు చేయించి సీసీ రోడ్లు సిసి డ్రైన్లు నిర్మాణంతో పాటు అతి త్వరలోనే మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేయిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్,దేవోజు సదానందం,నాగెల్లి సారంగం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన,19వ వార్డు నాయకులు బొమ్మర ప్రేమ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసీల బాధ్యత కీలకం

- ఔషధ దుకాణాలను నిబంధనల మేరకు నడపాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసీల బాధ్యత కీలకమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల కింద ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో చివరి రోజున డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఔషధ దుకాణాలు చట్టబద్ధంగా, నియమావళి ప్రకారం నడపాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం ప్రతి మెడికల్ షాప్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రిజిస్టర్ ల నిర్వహణలో లోపాలు లేకుండా, రికార్డులను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం ఎంతో శక్తిమంతమైన నియంత్రణ చట్టమని పేర్కొన్నారు. అలాగే మున్సిపల్ నిబంధనల విషయానికొస్తే, మెడికల్ షాపులు నివాస భవనాల్లో కాకుండా వాణిజ్య భవనాల్లోనే నడపాలని సూచించారు. దుకాణం ప్రారంభించిన తర్వాత ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, డ్రగ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ వేర్వేరు అని, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్, ఫైర్ సేఫ్టీ లైసెన్స్ వంటి అనుమతులు కూడా ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. వాణిజ్య భవనాలకు సంబంధించిన పన్నులను సమయానికి చెల్లించాలని ఆదేశించారు. ఔషధాల విక్రయంలో జాగ్రత్తలు పాటించాలని, ఓవర్ ది డ్రగ్ మందులు, ప్రిస్క్రిప్షన్ మందుల మధ్య తేడాను గుర్తించాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ మందులు వైద్యుల చీటి లేకుండా ఇవ్వకూడదని, జిరాక్స్ కాపీలు, వాట్సాప్ ద్వారా వచ్చిన ప్రిస్క్రిప్షన్ల ఆధారంగా మందులు ఇవ్వరాదని తప్పనిసరిగా ఒరిజినల్ ప్రిస్క్రిప్షన్ మాత్రమే పరిగణించాలన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఔషధ దుకాణాలు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన మందుల విక్రయాలు చేయాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా డ్రగ్స్ కంట్రోల్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ అందించిన ప్రదర్శనను అభినందిస్తూ, వారి కృషిని ప్రశంసించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగంపై అప్రమత్తత అవసరమని, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఔషధాల వినియోగంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా జ్వరం వంటి సాధారణ లక్షణాలకైనా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని ఫార్మసీ యజమానులకు స్పష్టం చేశారు. మందుల విక్రయంలో గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని, వినియోగదారుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. వైద్యుల చీటి ఆధారంగా మాత్రమే మందులు ఇవ్వాలని, ప్రభుత్వం ఆమోదించిన మందులనే విక్రయించాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం కనిపించినట్లయితే వెంటనే ఈ టోల్ ఫ్రీ 1800 599 6969 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. తదనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ డ్రగ్స్, స్టెరాయిడ్స్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని, ముఖ్యంగా వాటి అధిక వినియోగం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. డ్రగ్స్, కాస్మెటిక్స్ చట్టం కింద రూల్ 65(9)(c) ప్రకారం మందుల విక్రయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నకిలీ మందులను అరికట్టేందుకు ప్రభుత్వం అందించిన క్యూఆర్ కోడ్‌ను ప్రతి మందుపై పరిశీలించాలని, దాని ద్వారా మందుల ప్రామాణికతను నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ఏసిపి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని, ఇది సమిష్టి కృషితోనే సాధ్యమని తెలిపారు. అనంతరం డ్రగ్స్ దుర్వినియోగాన్ని నివారించేందుకు ఐదు థీమ్‌లతో కూడిన పాంప్లెట్‌లను వారు విడుదల చేశారు. ఫార్మసీ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు స్థానిక నెహ్రూ పార్కు నుంచి కలెక్టరేట్ వరకు డ్రగ్స్ నియంత్రణపై ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఇతర సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, కెమిస్ట్లు, ఫార్మసీ ప్రతినిధులు, ఫార్మసీ విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

- సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి : సుంచు విజేందర్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు, ఇతర పేర్లతో పనిచేస్తున్న కార్మికులందరికీ రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఆఫీసు ముందు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె నేటికి 04 వ రోజుకు చేరింది. సిఐటియు జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అప్పటివరకు సబ్ స్టేషన్ ఆపరేటర్స్ గా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ వర్కర్ గా పేరు మార్చుతూ గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3, గ్రేడ్ 4 లుగా విభజించి తరతమ తేడాలతో వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం వీరితో వెట్టి చేయించుకుంటుందని అన్నారు. ఒకే స్వభావం కలిగిన పనిని రెగ్యులర్ ఉద్యోగి, ఆర్టిజన్ వర్కర్ పనిచేస్తున్నప్పటికీ, రెగ్యులర్ ఉద్యోగికి ఇస్తున్న వేతనం గాని, సౌకర్యాలు గాని సమానంగా అందటం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ వర్కర్ కు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ కార్మిక సంఘాలు రాష్ట్రంలో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి, జెఎసి ద్వారా వివిధ రూపాలలో ఆందోళనలు, పోరాటాలు చేసి ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ సమస్య పరిష్కారం కానందున ఈనెల 8 నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్ కార్మికులందరూ నిరవధిక సమ్మెలోకి వెళ్లారని వారికి పోటీగా సమ్మె విచ్చినం చేయడం కోసం పర్మనెంట్ ఉద్యోగుల చేత అదనపు పనిని చేయిస్తూ ఆర్టిజన్ ఆన్ మెన్ చేస్తున్న నిరవధిక సమ్మెను విచ్చినం చేసే ప్రయత్నం సరికాదన్నారు. వెంటనే కార్మిక శాఖ, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్య జఠిలం కాకుండా చూడాలని అన్నారు. జేఏసీ నాయకత్వంతో ప్రభుత్వ పెద్దలు వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే కార్మికులు చేసే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజ్ సింగ్ సెక్రెటరీ మాచర్ల కుమారస్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బూడిద ప్రశాంత్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కచ్చిగళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చెన్నారావుపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి )** బీజేపీ జిల్లా అధ్యక్షులు కాషాయ దళపతి గంట రవికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెక్కొండ రైల్వే బోర్డ్ మెంబర్ సంగెం శంకర్, మండల ఉపాధ్యక్షుడు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంట రవికుమార్ గారు నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధర్మ మెరుగు కుమారస్వామి, బూత్ అధ్యక్షుడు కాసాని కరుణాకర్, నాయకులు నవీన్, రాజు, గొల్లపల్లి రాజు, గుల్లపల్లి వెంకన్న, చింతకింది నిర్మల్ కుమార్, కొత్తపల్లి నాగరాజు, పోశాల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం, విద్యా విస్తరణకు జ్యోతిరావు జీవితం అంకితం



**దామెర / తక్కళ్లపహాడ్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** సామాజిక సమానత్వం, విద్యా విస్తరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తక్కళ్లపహాడ్ సర్పంచ్ దాడి వసంత రమేష్ పేర్కొన్నారు. శనివారం దామెర మండలంలోని తక్కళ్లపహాడ్ గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే ఫోటో కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలన్న ఆయన ఆశయాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువత జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి రమేష్, ఉప సర్పంచ్ బండారి ప్రభాకర్, వార్డు సభ్యులు గొగ్గుర ప్రసాద్, గుడిసె కొమురమ్మ సైదులు, దాడి కిరణ్, కొత్తపల్లి మల్లేష్ మాజీ వార్డు సభ్యులు దాడి సంపత్, దాడి అరుణ శరబంధం, సార సంధ్య రాజు, మార్త కుమారస్వామి, వేల్పుల సంపత్ దాడి నాగరాజు, కేథనబోయిన నాగరాజు, బండారి రాకేష్, కొత్తపల్లి మహేష్, అంగన్వాడి టీచర్ దొడ్డ లీలావతి, మంతెన కళ్యాణి, దాడి లక్ష్మి, దాడి సుమతీ, దాడి పద్మ, వేల్పుల అమృత, బండారి స్వరూప, చెల్పూరి కవిత, బిట్ల కవిత, గోగుర అనూష, వేల్పుల నవ్య, వేల్పుల లక్ష్మి, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిబాటకు ప్రైవేటు స్కూల్ విద్యార్థులా?

- ఫోటోలకే పరిమితమైన బడిబాటపై ఆరోపణలు



**హసన్‌పర్తి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం హసన్‌పర్తి మండల కేంద్రంలో విమర్శలకు గురవుతోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహిస్తూ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో ఫోటోలు దిగుతూ ముగిస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి. శనివారం కార్పొరేటర్ మెప్పు పొందడానికో, లేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని చూపడానికో అన్నట్టుగా కార్పొరేటర్ ఇంటి ముందు నుంచి వెళుతున్న ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో ఫోటోలు దిగడం స్థానికుల్లో ఆశ్చర్యం కలిగించింది. ఈ వ్యవహారంపై ఉపాధ్యాయుల పనితీరుపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులు, కేవలం ఫోటోల కోసమే కార్యక్రమాన్ని నిర్వహించడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను ప్రజలకు వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచడం బడిబాట లక్ష్యమని అధికారులు చెబుతుండగా, స్థానికంగా ఆ ఉద్దేశం విస్మరించబడుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉపాధ్యాయులు గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ విధానాలను వివరించి విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. తూతూ మంత్రంగా కార్యక్రమం నిర్వహించి ఉచిత విద్యను విద్యార్థులకు దూరం చేయరాదని గ్రామస్తులు కోరుతున్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి ..

- పిఎసిఎస్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి, పూలే ఎజెండా దేశానికి ఎంతో అవసరమని ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్, పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆధిపత్య వర్గాలు తమ దోపిడి విధానాలకు సామాన్య ప్రజల సమ్మతిని రాబట్టడం కోసమే కృత్రిమంగా చాతుర్వర్ణ వ్యవస్థను సృష్టించారని, అందులో దోపిడి చేసే వారికి పై స్థానాలనూ అంటగట్టి సంపద సృష్టి కర్తలైన శ్రామిక వర్గాలకూ శుద్రులు, అతి శూద్రులు అనే పేర్లు తగిలించారని అన్నారు. ఆధిపత్య వర్గాల దురాగతాలను నిరోధించడానికి శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను స్థాపించాడని, నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతో పాటు రైతులు కూలీలను హక్కుల కోసం సంఘటిత పరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడని అన్నారు.విద్యా విజ్ఞానం ద్వారానే శూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారి విద్యా వ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచిన మహా నాయకుడు పూలే అని అన్నారు. భారతీయ మహిళా లోకానికి మరియు దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారికోసం ప్రత్యేక పాఠశాలలు నడిపిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, ప్రచార కార్యదర్శి అలువాల రవి, మూల ప్రసాద్, అంజలి రమేష్, కోల రమేష్, కొమ్ము సరోజన, ఆత్మకూరు వీరేందర్, పాత్రికేయులు పెరుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో 'హ్యాకస్టామ్–2026' విజయవంతం



**హసన్‌పర్తి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** వరంగల్‌లోని కాకతీయ సాంకేతిక విద్యా సంస్థలో విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు నిర్వహించిన 'హ్యాకస్టామ్–2026' కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కంప్యూటర్ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో,ఆవిష్కరణ–పరిశోధన కేంద్రం సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 36 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నాయి.ఏప్రిల్ 11 ఉదయం నుంచి 12 ఉదయం వరకు నిరంతరం 24 గంటల పాటు జరిగిన ఈ పోటీలలో 144 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాంకేతిక నైపుణ్యాలు, బృంద భావన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి ఈ కార్యక్రమం వేదికగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ అశోకరెడ్డి తెలిపారు.కార్యక్రమాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విభాగాధిపతి సదానందం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో ఆవిష్కరణలు, స్వయం ఉపాధి ఆలోచనలను ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు.హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థలో డేటా శాస్త్ర నిపుణుడు యగంతీశ్వరుడు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కువ మంది వినియోగదారులే ఉన్నప్పటికీ, సృష్టికర్తలు తక్కువగా ఉన్నారని తెలిపారు.విద్యార్థుల్లో పోటీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని విభాగాధిపతి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి రాజనరేందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థి యశ్వంత్‌కృష్ణ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి భారీ నగదు బహుమతులు సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థి దశలోనే సాంకేతిక పరిశోధనలపై దృష్టి పెట్టేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.కళాశాల యాజమాన్యం ప్రతినిధులు లక్ష్మీకాంతరావు, నారాయణరెడ్డి, సతీష్‌కుమార్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎంపీ డా. కడియం కావ్య

- పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు
- మహిళల అభివృద్ధికి పూలే సేవలు చిరస్మరణీయం
- విద్యా విస్తరణకు మార్గదర్శకుడు జ్యోతిరావు పూలే
- తెలంగాణ కులగణన దేశానికి ఆదర్శం
- దేశవ్యాప్తంగా కులగణన కేంద్ర ప్రభుత్వం చేపట్టాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.పూలే 200వ జయంతి సందర్భంగా ములుగు క్రాస్ రోడ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలో కొత్త మార్గాలను చూపించిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక కులగణనను విజయవంతంగా నిర్వహించిందని ఎంపీ తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అంశాలను సమగ్రంగా పరిగణలోకి తీసుకుంటూ సర్వే చేపట్టినట్లు చెప్పారు. సేకరించిన డేటాను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా "తెలంగాణ మోడల్" దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని దేశవ్యాప్తంగా కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ఆదనవు కలెక్టర్లు రవి, వై వి గణేష్, సంధ్యారాణి, డిబిసిడివోలు పుష్పలత, నర్సింహ, జిల్లా అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎవరు కాంగ్రెస్ పార్టీలో చేరలేదు

- బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చేకూరి మల్లేష్
- కండువాలు కప్పుతున్న ఝాన్సీ రెడ్డి వాస్తవాలు తెలుసుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల కోసం వెళ్ళిన వారిని పార్టీలో చేరితేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాము అంటూ బలవంతపు చేరికలు



**రాయపర్తి ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుకలంటూ కండువాలు కప్పుతున్న ఝాన్సీ రెడ్డి వాస్తవాలు తెలుసుకోవాలి. గ్రామంలో వృద్దులుగా ఉన్నటువంటి వాళ్లను మరియు ఇందిరమ్మ ఇల్లు కోసం అడుగుతే మీరు కాంగ్రెస్ పార్టీలో చేరితే మీకు ఇల్లు ఇస్తాం పింఛన్ పెడతాం అని భయభ్రాంతులకు గురిచేసి న్యూట్రల్ గా ఉన్నటువంటి వృద్ధులను కొంతమంది గతంలో కాంగ్రెస్లో ఉన్నటువంటి వాళ్లకు కండువాలు కప్పి 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పుకోవడం సిగ్గుచేటు కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాలు అవుతుంది అధికారంలోకి వచ్చి మొరిపిరాల గ్రామానికి తట్టెడు మట్టి పోయలే. గతంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సాంక్షన్ చేసినటువంటి సిసి రోడ్లను మొన్న పోశారు. గత సర్పంచ్ ఎన్నికలలో మేము బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని ప్రకటిస్తే వణుకు పుట్టిన కాంగ్రెస్ వాళ్లకు అభ్యర్థిని పెట్టే దిక్కు లేక మా పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుందామని చెప్పి ఉప సర్పంచ్ పదవి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ. వీళ్లు చెబితే పార్టీలు మారే పరిస్థితి మురిపిరాల బి ఆర్ ఎస్ పార్టీలో లేరు .అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పించిని రావాలన్న ఇందిరమ్మ ఇల్లు మీకు కావాలన్నా కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని ఒక్కొక్కరికి ఫోన్లు చేస్తూ ప్రతి ఇల్లు తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేసి కాంగ్రెస్ కండువాలు కప్పినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వాళ్లు కారు.నిరుపేదలైనటువంటి వాళ్లకు ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వకుండా 5 ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి వాళ్లకు మీకు నచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఇంది రమ్మ ఇల్లు వాళ్లకు ఎలా వస్తాయి మాకెందుకు రావని అడిగితే వాళ్లు మా పార్టీలో చేరారు మీరు కూడా మా పార్టీలో చేరండి మీకు పెడతామంటూ నిరుపేదలను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వాళ్ళని మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ కండువాలు కప్పుకోవడం వారికి టీఆర్ఎస్ పార్టీ వాళ్ళని చెప్పుకోవడం సిగ్గుగా లేదా టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఉండి ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకోబడిన మనిషి గ్రామ అభివృద్ధికై నిధులు తీసుకురావాలి తప్ప ప్రజలకు రూపాయి ఖర్చు పెట్టని ఆ మనిషి ప్రమాణ స్వీకారం రోజున్ని సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి కాంగ్రెస్ కండువా కప్పుకొని మళ్లీ ఈరోజు కొంతమందిని వృద్ధులకు మరియు పేదలు అయినటువంటి వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా ఆపి ఇప్పుడు ఇస్తామని కాంగ్రెస్ పార్టీలో చేరాలని చెప్పి కండువాలు కప్పడం విడ్డూరంగా ఉంది..జిల్లా నాయకులు అని చెప్పుకొని తిరిగే ఓ నాయకుడా ఫస్ట్ నీవు మారు నీ పద్ధతి మార్చుకో మురిపిరాల అసలు కాంగ్రెస్ వాళ్లను అడుగుతే చెప్తారు నీ గురించి. రాయపర్తి కాంగ్రెస్ పార్టీలో నీ పరిస్థితి ఏందో తెలుసుకో నీ స్థానం ఏందో తెలుసుకో ఇప్పటికైనా తప్పుడు ప్రచారం చేయకండి తప్పుడు చేరికలు చేయకండి గ్రామ అభివృద్ధికై పాటుపడండి. రుణమాఫీ లేదు రైతుబంధు లేదు కల్యాణ లక్ష్మి తులం బంగారం లేదు మహిళలకు 2500 లేదు ఆరు గ్యారెంటీ లలో ఏ ఒక్క గ్యారెంటీ పూర్తిగా చేయని మీరు అమాయక ప్రజలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పబ్బం గడుపుకోకండి రాబోయే ఎన్నికలలో మీ అసలు రంగు బయటపడుతుంది. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు అని రెడ్డి యాకూబ్ రెడ్డి. మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బిట్కూరి మల్లేష్. మాజీ ఉప సర్పంచ్. ఏనుగ కుమార్. పార్టీ సీనియర్ నాయకులు. ఏనుగ వెంకటేశ్వర్లు. మాచర్ల రమేష్. నక్క శ్రీశైలం. వార్డ్ మెంబర్. కాయ్తోజ్ వరలక్ష్మి సోమయ్య. మాజీ వార్డ్ నెంబర్. నేతావత్ సోముల నాయక్. వెలిశాల ఉమా మహేందర్. వేల్పుల వెంకన్న. యూత్ అధ్యక్షులు బొమ్మరబోయిన. శ్రీనివాస్. పెండోట శ్రీనివాస్. బి సురేష్. నేతావత్ లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నవారు.

# సాయి పేటలో ఉపాధి హామీ పనులు – అత్యధికంగా 170 మంది మేటీలతో చెరువు పూడిక పనులు



**ధర్మసాగర్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్)లో భాగంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని సాయి పేట గ్రామంలో చెరువు పూడిక పనులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డీఓ పీడీ గారు మరియు మండల ఎంపీడీవో గారు హాజరై పనులను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పనుల్లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా పాల్గొన్నారు. హనుమకొండ జిల్లాలోనే అత్యధికంగా సాయి పేట గ్రామం నుంచి సుమారు 170 మంది మేటీలు ఈ చెరువు పూడిక పనుల్లో పాల్గొనడం విశేషమని అధికారులు తెలిపారు. పనులు వేగంగా, నాణ్యతతో కొనసాగుతున్నాయని వారు అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పనులు కీలకమని పేర్కొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు శిక్షణ





**వాజేడు, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు గ్రామం వద్దగల హరిత రిసార్ట్ లో వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాలలోని భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు (శుక్రవారం,శనివారం) రెండు రోజులపాటు బీజెపి వాజేడు మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన శిక్షణ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకులు క్రమశిక్షణతో పార్టీ అనుసరించిన పద్ధతి ప్రకారం నడుచుకోవాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ గురించి శిక్షణ మూడు దశలుగా ఉంటుందని, కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజెపి సంపూర్ణ మెజార్టీ సాధించిందని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రామచంద్రారెడ్డి పార్టీ కార్య విస్తరణ ప్రణాళిక గురించి మాట్లాడుతూ పనిస్థాయిని బట్టి మండలం, జిల్లా, రాష్ట్ర మొదలైనవి నిర్ణీత బృందం సమావేశంలో ప్రణాళికలను రూపొందించాలని, మీ భౌగోళిక ప్రాంతం సామాజిక సమీకరణ ఆధారంగా మీ పనిలో ఎక్కడ ఖాళీ ఉందో గుర్తుంచుకోవాలని, జాతీయ స్థాయి నుంచి బూతు స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంతోపాటు ఒక క్రమ పద్ధతిలో ప్రజల మద్దతు పొందగలగాలని అన్నారు. అనంతరం మండల సీనియర్ నాయకుడు కందుల రామ్ కిషోర్ ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించి ఈ కార్యక్రమానికి వచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చూసుకొని అల్పాహారం, భోజనాలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో చర్ల, వెంకటాపురం మండలాల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్, రమేష్, ఏడ్జర్లపల్లి సర్పంచ్ అట్టం మమత, సాగి సీతారామరాజు, బలరాం, యాలం సుబ్బయ్య, సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుంది

- నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతాయి
- జనగామ డిసిపి : రాజమహేంద్ర నాయక్




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుందని, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతాయని, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ అన్నారు. శనివారం జనగాం డీసీపీ రాజమహేందర్ నాయక్, ఏసీపీ పాండురీ చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సమక్షంలో జనగాం పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులుచే సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుందని, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతాయని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సులభంగా గుర్తించవచ్చని వివరించారు. చోరీలు, వాహన దొంగతనాలు వంటి ఘటనలను నివారించడంలో సీసీటీవీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై తమ సమ్మతి తెలిపారు. త్వరలోనే గ్రామాల్లో సీసీటీవీ వ్యవస్థను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అటవీ అధికారులపై అడ్డంకి – టేకు కర్రలకు నిప్పంటించబోయిన వ్యక్తి అరెస్ట్



**కన్నాయిగూడెం, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి న్యూస్):** ఐలాపూర్ గ్రామంలో అక్రమంగా టేకు కర్రలు నిల్వ ఉన్నాయని వచ్చిన సమాచారం మేరకు ఏప్రిల్ 8వ తేదీ బుధవారం అటవీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 81 టేకు కర్రలను స్వాధీనం చేసుకుని ఏటూర్ నాగారం రేంజ్ కార్యాలయానికి తరలించే ప్రయత్నం చేశారు. మార్గమధ్యంలో ఐలాపూర్ గ్రామానికి చెందిన పోడెం సూర్యనారాయణ అనే వ్యక్తి అటవీ అధికారులను అడ్డగించి వారి విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించాడు. అంతేకాక తనతో తీసుకువచ్చిన బాటిల్లోని పెట్రోల్‌ను టేకు కర్రలపై పోసి నిప్పంటించేందుకు ప్రయత్నించాడు. అటవీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. అనంతరం కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై ఇనిగాల వెంకటేష్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడిని శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, అనంతరం జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఉపాధ్యాయుల బడిబాట

- **విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటి ప్రచారం**



**ఖానాపురం/ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండల కేంద్రంలో హెడ్మాస్టర్ కత్తి కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ప్రతిభగల ఉపాధ్యాయులు తరగతులు బోధించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నిర్బంధ విద్యను ఉచితంగా అత్యంత ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన బోధన అందజేస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేల రూపాయలు ప్రైవేటు విద్యాసంస్థలకు ధార దత్తం చేయకుండా, తమ ప్రాంతంలోనే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ బండారి స్వప్న, ఉపాధ్యాయులు నాయుడు, రామ్మోహన్ రావు, జాడి నరేష్ తదితరులున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి.

- **సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**



**వర్ధన్నపేటఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అణగారిన వర్గాలు మరియు మహిళల విద్యా అభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, విద్య ద్వారా సమాజంలో ఉన్న కుల వివక్ష, సామాజిక దోపిడీ, మూఢనమ్మకాలను తొలగించేందుకు ఆయన కృషి చేశారని అన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ఎదిరించి సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి తరం సామాజిక విప్లవకారుడు పూలే అని కొనియాడారు. అలాగే, వితంతువుల సంక్షేమం కోసం బాలహత్య నిరోధక గృహాలను ఏర్పాటు చేయడం, 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ్‌ను స్థాపించడం ద్వారా సమాజ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు అని వివరించారు. పూలే ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు దుగ్గాల వాసుదేవరావు, బిర్రు సబిత చంద్రయ్య, ముత్యం రేణుక స్వామి, ఎలబోయిన సదానందం, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మొహమ్మద్ జాఫర్ మియా, శ్రీపాది శ్రీనివాస్, తాటికాయల సురేష్, బిర్రు ఎల్లయ్య, జనపరెడ్డి రవీందర్ రెడ్డి, వడ్డే నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది





- **బిఆర్ఎస్ సోషల్ మీడియాపై మంత్రి సీతక్క ఘాటు హెచ్చరిక**
- **తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్దని, బిఆర్ఎస్ సోషల్ మీడియాపై మంత్రి సీతక్క ఘాటు హెచ్చరిక చేశారు.తప్పుడు ప్రచారం,నిరాధార ఆరోపణలపై పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క బిఆర్ఎస్ పార్టీ, సోషల్ మీడియాపై తీవ్రంగా స్పందించారు. అలాంటి చర్యలను ఇకపై అసలు సహించబోమని స్పష్టం చేశారు.ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో శని వారం జరిగిన జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.జిల్లా స్థాయిలో ఇలాంటి ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు హాజరుకావడం ఇదే తొలిసారి కావడంతో నాయకులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పార్టీ పదవులు పొందడం గొప్ప విషయం కాదని,ప్రజల కోసం పని చేస్తేనే గుర్తింపు వస్తుందని తెలిపారు.పని చేయని వారిని పార్టీ పక్కన పెడుతుందనిహెచ్చరించారు. కష్టపడి పనిచేసిన నాయకులకే ఉన్నత పదవులు వస్తాయని, అందుకు ఉదాహరణగా మహేష్ గౌడ్ ఎదుగుదలను ప్రస్తావించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను జీర్ణించు కోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి సీతక్క ఆరోపించారు. గత పదేళ్లలో తెలంగాణను తమ సొంత ఆస్తిగా భావించిన నాయకులు ఇప్పుడు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు.

ఆధారాలు లేకుండా మాట్లాడితే సహించం. తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు.అవసరమైతే కోర్టులకు వెళ్లి పరువు నష్టం దావాలు వేస్తామని అన్నారు. ఇప్పటికే కొంత మందిపై సైబర్ క్రైమ్ కేసులు కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు.అంగన్‌వాడీ టీచర్లకు,సూపర్వైజర్లకు ఫోన్ల కొనుగోలు విషయంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలను మంత్రి సీతక్క ఖండించారు.కేంద్ర ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించామని చెప్పారు.

మొదట రూ.14 వేల రూపాయల రూపాయలకు కోట్ వచ్చినప్పటికీ దాన్ని రద్దు చేసి,చివరకు రూ. 11,650 రూపాయలకు ఫోన్లు కొనుగోలు చేశామని వివరించారు.ఈ విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు లెక్కలు చెబుతున్నాయని అన్నారు .ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు రుణాలు ,రైతులకు మద్దతు వంటి పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటిపై దుష్ప్రచారం జరుగుతోందని ఆమె తెలిపారు.ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలకు అసహనం పెరుగుతోందని విమర్శించారు.

మేడారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వచ్చిన 200 కోట్ల స్కాం అనె విమర్శలను సీతక్క కొట్టి పారేశారు.మేడారం జాతర కోసం ములుగు ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ఆదివాసీ దేవతల కోసం ఎలాంటి లాభాపేక్ష లేకుండా వనదేవతలపై ఉన్న భక్తితో పనులు చేపించామని అన్నారు.మేడారం గద్దెల వద్ద జరిగిన ప్రమాదాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదని పేర్కొన్నారు. పనుల్లో లోపం ఉంటే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తప్పుడు ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కొని పార్టీ ప్రతిష్టను కాపాడాలని సీతక్క పిలుపునిచ్చారు.ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే వెంటనే స్పందించాలి, అవసరమైతే కేసులు పెట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎంపీ మహబూబాబాద్ పోరిక బలరాం నాయక్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,పిసిసి సభ్యుడు మల్లాడి రాంరెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య,డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగుమున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్ర కళ బిక్షపతి, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతనకమిటి సభ్యులు ,ఇతర కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితం ఏదైనా.. ప్రయాణం నీదే- ఓటమి గెలుపుకు తొలిమెట్టు

- **పోగు అశోక్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** ఫలితాలు వచ్చినప్పుడు విద్యార్థులు గుర్తుంచుకోవాల్సిన అతి ముఖ్యమైన విషయం "ఒక పరీక్ష మీ జీవితాన్ని నిర్ణయించలేదు." విజయాన్ని వినమ్రంగా స్వీకరించండి మీరు ఆశించిన ఫలితాలు సాధిస్తే, అది మీ కష్టానికి దక్కిన ప్రతిఫలం. దానిని చూసి గర్వపడండి, కానీ అది ఆరంభం మాత్రమే అని గుర్తుంచుకోండి. మీ లక్ష్యాల వైపు మరింత ఉత్సాహంతో అడుగులు వేయండి. ఒకవేళ ఫలితం ప్రతికూలంగా ఉంటే, కృంగిపోవద్దు. ఓటమి అంటే అంతం కాదు, ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకునే ఒక అవకాశం. ఎందరో గొప్ప వ్యక్తులు అనేక సార్లు విఫలమైన తర్వాతే ప్రపంచం గర్వించే స్థాయికి చేరుకున్నారు. మీ మార్కులను వేరే వారితో పోల్చుకోవద్దు. ప్రతి ఒక్కరి ప్రయాణం, వేగం వేరువేరుగా ఉంటాయి. మీతో మీరు పోటీ పడండి. ఫలితాల సమయంలో విద్యార్థుల కంటే తల్లిదండ్రులే ఎక్కువ ఒత్తిడికి లోనవుతుంటారు. కానీ, ఆ సమయంలో మీరు ఇచ్చే ధైర్యం వారి జీవితానికి కొండంత అండ. విజయం సాధించినప్పుడు వారిని మనస్పూర్తిగా అభినందించండి. కేవలం మార్కులకే ప్రాధాన్యత ఇవ్వకుండా, వారు పడిన కష్టాన్ని గుర్తించండి.పై చదువుల విషయంలో వారి ఆసక్తిని అడిగి తెలుసుకోండి. "నీకు ఎన్ని మార్కులు వచ్చినా నువ్వు మాకు ముఖ్యమే" అనే భరోసా ఇవ్వండి. ఫలితాల కంటే మీ బిడ్డ ప్రాణం, మానసిక ఆరోగ్యం మిన్న అని గుర్తించండి. పక్కవారి పిల్లలతో పోల్చి వారిని తక్కువ చేయకండి. తిట్టడం లేదా విమర్శించడం వల్ల వారు మరింత కుంగిపోయి తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంది.ఓటమిని ఎలా తట్టుకోవాలో నేర్పించండి. తదుపరి అడుగు ఎలా వేయాలో వారితో కలిసి కూర్చుని ప్రశాంతంగా చర్చించండి. "జీవితం అంటే కేవలం పరీక్షలు మాత్రమే కాదు.. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే." గెలిచినప్పుడు పొంగిపోకుండా, ఓడినప్పుడు కుంగిపోకుండా ఉండటమే నిజమైన వ్యక్తిత్వం. విద్యార్థులకు మార్కుల కంటే సంస్కారం, ధైర్యం మరియు పట్టుదల నేర్పించడం ఈ సమయంలో అత్యంత అవసరం. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే, నేడు విఫలమైన విద్యార్థే రేపు అద్భుత విజేతగా నిలబడతాడు. గుర్తుంచుకోండి ...ఒక మార్కుల షీట్ మీ బిడ్డ మేధస్సును కొలవగలదేమో కానీ, వారి భవిష్యత్తును కాదు. ఎవరైనా విద్యార్థులు ఫలితాల గురించి తీవ్ర ఒత్తిడికి లోనైతే వెంటనే తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఫోన్ నెంబర్లు 9391117100, 9440890073 లకు ఫోన్ చేసి మీ ఒత్తిడిని సందేహాలను తీర్చుకోవచ్చు అని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.